## ఇది స్తవం కాదు - వాస్తవం

### సహజకవి డా॥ మల్లెమాల (Dr. M.S. Reddy)

**ఇది స్తవం కాదు. వాస్తవం**

ఇప్పడు మీ చేతిలో వున్నది కావ్యమూ కాదు. కవితా సంకలనమూ కాదు. మరింకేమిటి? అసాధారణమైన కృషితో, అనన్య సామాన్యమైన శేముషితో తనకు తానే గురువుగా, తనకు తానే మార్గదర్శకుడుగా తనను తాను తీర్చి దిద్దుకొన్న ఒక మహోన్నత వ్యక్తి జీవిత దర్పణం. ఈ అద్దంలో అగుపించే దృశ్యాలు మనల్ని ఆశ్చర్య చకితుల్ని చేస్తాయి. ఆయన పల్లెలో వున్నా, పట్టణంలో వున్నా మనసు ప్రపంచాన్ని అన్వేషిస్తూ వుంటుంది. సంకల్ప బలం, సాహసం వుంటే సాధించ లేనిదేమీ వుండదన్నది ఆయన విశ్వాసం. వారు రచించిన ప్రతి పుస్తకం జీవిత పరమార్థానికి కరదీపికగా భాసిల్లుతుంది. ప్రస్తుతం వారి కీర్తి పతాక దేశ విదేశాలలో సగర్వంగా రెపరెపలాడుతూ వుంది.

వారు పూర్తి చేసిన ప్రాజెక్టులు భారతీయుల నైపుణ్యానికి సజీవ సంకేతాలు. ఇన్ని ఘనతలు ఒకే వ్యక్తిని వరించడం చాలా. అరుదైన విషయం. ఆ అరుదైన గౌరవం దక్కించుకొన్న వ్యక్తి పేరు కేకలతూరి క్రిష్ణయ్య. వారు కనుచూపుకందని దృశ్యాలనెన్నిటిలో మన కళ్ల ముందు సాక్షాత్కరింపజేస్తారు. ఇది స్తవం కాదు. వాస్తవం.

### జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, పద్మభూషణ్, డా॥ సి. నారాయణ రెడ్డి

కేకలతూరి క్రిష్ణయ్య గారు రచించిన జీవన వైవిధ్యం, సృష్టి - జన జీవన దర్పణం, పిల్లల పెంపకం - పెద్దల బాధ్యత అను మూడు తెలుగు గ్రంథాలను, ఎ గైడ్ టు సర్వే అండ్ యు.హెచ్.టి. ట్రాన్సుమిషన్ లైను కనస్ట్రక్షన్, ఆర్ట్ ఆఫ్ బ్రింగింగప్ చిల్డ్రన్స్ - రెస్పాన్సిబిలిటీస్ ఆఫ్ ఎల్డర్స్ ఆంగ్ల గ్రంథాలు ఆవిష్కరించిన తరువాత ఈ విధంగా అన్నారు.

వయస్సు పండిన క్రిష్ణయ్య విజ్ఞానంలో పండిపోయారని, 75 సంవత్సరాల ప్రాయంలోనూ రచనా వ్యాసాంగం చేయటం విశేషమన్నారు. రచయిత బహుముఖ ప్రజ్ఞ ఈ గ్రంథాలలో కనిపిస్తుందని అభినందించారు. క్రిష్ణయ్య గారు ఏ అంశాన్ని తీసుకొని వ్రాసినా, ఆ అంశంపై లోతుగా పరిశోధించి, పరిశీలించి చక్కగా విశ్లేషిస్తూ రచనలు చేస్తున్నారని పేర్కొన్నారు. మరియు రచయిత ప్రకృతిలోని అంద చందాలు, పచ్చదనం, జీవరాసుల భద్రత గురించి సృష్టిలోని జనజీవనం రోజు రోజుకూ ఏ విధంగా పరిణామాలు చెందుతున్నాయో కళ్లకు కట్టినట్లుగా తన రచనలలో అనేక వాస్తవాలను ఆవిష్కరించారని అన్నారు. పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల బాధ్యత చాలా ఉందని, పిల్లల్ని విజ్ఞాన వంతుల్ని చేసే విధంగా తల్లిదండ్రులు తీర్చి దిద్దాలని, అందుకు చాలా కృషి చేయవలసిన అవసరం ఉందని రచయిత వివరించారు అన్నారు.